తొలి సమయం

సోమవారం , 15 - 12 -2025

# బి.ఆర్.ఎస్ ఎక్కడుంది అన్నవాళ్లకు మొన్నటి ఫలితాలు చెంపపెట్టు

### బి.ఆర్.ఎస్ ప్రజల గుండెల్లో ఉంది.

### రైతు బంధు కె.సి.ఆర్ మానస పుత్రిక.





తొలి సమయం పెబ్బేరు డిసెంబర్ 14

గౌరవ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు ఈ రోజు మూడవ విడత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా యాపర్ల, గుమ్మడం, బూడిదపాడు,బనియాది పురం గ్రామాల బి.ఆర్.ఎస్ సర్పంచుల అభ్యర్థులు వెంకట్ రెడ్డి,నాగేష్, గూడెం.రవి,విజయ్ గౌడ్ గార్ల తరపున విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా గౌరవ నిరంజన్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజా పాలన అంటూ ప్రజా సంక్షేమం పక్కన పెట్టి ప్రభుత్వ సొమ్ముతో జల్సాలు చేస్తున్న ముఖ్యమంత్రికి మొదటి విడత ఎన్నికలో బుద్ధి చెప్పిన తీరు మారలేదని ఒక్కపూట ఫుట్ బాల్ ఆడడానికి 5కోట్లతో స్టేడియం,500కోట్లతో లియోన్ మెస్సి నీ పిలిపించి ప్రజాధనం దుర్వినియోగం చేశారని దుయ్యబట్టార రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి చేయలేదనీ సంక్షేమ పథకాలకు కత్తెర వేశారని రైతు బంధు రెండు సార్లు ఎగ్గొట్టారు యాసంగి రైతు బంధుకు దిక్కులేదని విమర్శించారు అడగకముందే రైతులకు రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు బీమా ,24గంటకరెంట్,సకాలములో యూరియా ఇచ్చి రైతులను రాజులను చేస్తే రేవంత్ రెడ్డి రైతులను రోడ్ల పాలు చేశారని అన్న ఓట్లు దండుకోవడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను మహిళకు 2500,వృద్ధులకు 4000, వికలాంగులకు 6000,తులంబంగారం,కె.సి.ఆర్ కిట్లు, విద్యార్థినులకు స్కూటీలు, ధాన్యానికి బోనస్, గ్యాస్ సబ్సిడీ, నిరుద్యోగులకు 2లక్షలఉద్యోగాలుఏమైనాయని నిలదీయాలని పిలుపునిచ్చారు.మీరు వేసే ప్రతి ఓటు కె.సి.ఆర్ గారికి అండగా నిలుస్తుందని అన్నారుగ్రామాలను కె. సి.ఆర్,పరిశుభ్రత,పచ్చదనం,వైకుంఠదాముల కోసం నిధులు కేటాయించి ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్,కార్మికులను నియమించి గ్రామ పంచాయతీలను బలోపేతం చేస్తే కాంగ్రెస్ గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేశారు అని ఘాటుగా విమర్శించారు. కె.సి.ఆర్ సుపరిపాలన మళ్ళీ రావాలంటే బి.ఆర్.ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమములో మండల పార్టీఅధ్యక్షులువనం.రాములు,మాజీ ప్రజాప్రతి నిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి.





తొలి సమయం శ్రీరంగాపూర్ డిసెంబర్ 14

కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఉంటే సమస్యలు ఉండవు.

స్థానిక సర్పంచ్ ఎన్నికల మూడో విడత ప్రచారంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం శ్రీరంగాపురం మండలం లోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఎంతైనా ఉందని అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు మీ గ్రామ సర్పంచ్ గా గెలిస్తే గ్రామీణ ప్రాంతాలు పట్టణ ప్రాంతాలతో అభివృద్ధి చెందుతాయని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

3 విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి నియోజకవర్గం లోని శ్రీరంగాపురం, పెబ్బేరు మండలాలో, ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రచారానికి గ్రామాలలో అపూర్వస్పందన లభించింది.రాబోయే రోజుల్లో గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ప్రత్యేక నిధుల ద్వారా గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నార.

ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాలలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, తోపాటు రైతు భరోసా రైతు రుణమాఫీ వంటి పథకాలను ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు.గ్రామాలు కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి చెందుతాయని రాబోయే మరో మూడు సంవత్సరాలతోపాటు వచ్చే పది సంవత్సరాల కాలం పాటు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని ప్రజలు తమ విలువైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గుర్తులపై వేసి గెలిపించాలని అన్నారు.కొంతమంది మోసపూరితంగా ఓటు వేయించుకొని గ్రామాలను అభివృద్ధి చేయకుండా నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని అందుకోసం ప్రజలు ఆలోచించి అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి సర్పంచ్ లుగా గెలిపించాలని ఆయన సూచించారు.

గ్రామ సర్పంచ్లతోపాటు వార్డు నెంబర్లను కూడా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నాయకులకు మీ అమూల్యమైన ఓటు వేయవలసిన అవసరం ఉందని అన్నారు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలనీ అందులో ఎలాంటి అనుమానం లేదని అన్నారు. మీ ఓటును వృధాగా ఇతర పార్టీలకు వేస్తే ప్రయోజనం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదని రెడ్డి.ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్. సింగిల్ విండో అధ్యక్షులు కోదండరామిరెడ్డి. పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు. నాయకులు శ్రీహరి రాజు. రంజిత్. దయాకర్ రెడ్డి.సత్యం. షకీల్. సురేందర్ గౌడ్. వెంకటేష్ సాగర్. రాములు యాదవ్. పెబ్బేరు శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి కోసం బ్యాట్ గుర్తుపై ఓటెయ్యండి

### బూరుగు నరసింహారావును అత్యధిక మెజార్టీతో గెలిపించండి

### సింగభూపాలెం గ్రామంలో సిపిఎం సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం



సుజాతనగర్ తొలి సమయం డిసెంబర్ 14 :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో సిపిఐ మద్దతుతో పోటీ చేస్తున్న సిపిఎం సర్పంచ్ అభ్యర్థి బూరుగు నరసింహారావు కు అనుకూలంగా ఆదివారం గ్రామంలో విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని గడపగడపకు తిరుగుతూ గ్రామ ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా బ్యాట్ గుర్తుపై ఓటు వేసి బూరుగు నరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. నాయకులు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు పేదలు, రైతులు, కూలీల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా బూరుగు నరసింహారావు నిలుస్తారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిజాయితీ, పారదర్శకతతో పనిచేసే నాయకత్వం అవసరమని పేర్కొంటూ, ఈ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థిని గెలిపించడం ద్వారా గ్రామ అభివృద్ధికి బలమైన పునాది వేయవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఐ, సిపిఎం సీనియర్ నాయకులు, స్థానిక కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న రావుల దంపతులు



తొలి సమయం, వనపర్తి డిసెంబర్ 14

స్థానిక సంస్థల(సర్పంచ్) ఎన్నికల్లో బాగంగా తన స్వగ్రామం కానాయపల్లిలో మాజీ ఎం.పి రావుల.వరలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి తమ ఓటు వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తి నింపడానికి ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగిం చుకోవాలని కోరారు.గ్రామాలలో సిద్ధాంతపరంగా ఓట్లు అభ్యర్థించి ఎటువంటి ఘర్షణలకు తావు ఇవ్వకుండా శాంతి యుతంగా ఎన్నికలు నిర్వహించుకోవాలని అన్నారు.

# అవినీతి,అరాచక శక్తుల చేతులలో గోపాలపురం

# బుడ్డర్ ఖాన్ బెదిరింపులకు భయపడవద్దు



తొలి సమయం, వనపర్తి డిసెంబర్ 14

మిద్దె.అశోక్ ను భారీ మెజారిటీతో గెలిపించండి.కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాతపెట్టండి.సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రివర్యులు గౌరవ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మూడవ విడత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా పానగల్ మండలం గోపాలపురం గ్రామములో మాజీ ఎం.ఎల్.ఏ బీరం.హర్షవర్ధన్ రెడ్డి గారితో కలసి విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 420 హామీలు,6గ్యారంటీలు ఇచ్చి ఒక్కటంటే ఒక్కటి అమలు చేయకుండా ఓట్లు అడగడానికి నైతిక హక్కు ఎక్కడిది అని ప్రశ్నించా ఓట్లు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులను రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు బీమా,ధాన్యానికి బోనస్,మహిళలకు 2500,వృద్ధులకు 4000,వికలాంగులకు 6000,తులం బంగారం, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు విద్యార్థులకు విద్యా బరోసా విద్యార్థినులకు స్కూటీలు,ఆటో కార్మికులకు 12000,కె.సి.ఆర్ కిట్లు ఏమైనాయని నిలదీయాలని పిలుపునిచ్చా గ్రామాన్ని కొన్ని ఏండ్లుగా పెత్తనం చేస్తూ అవినీతికి పాల్పడుతున్న వారిని ఓడించాలని యువకుడు మిద్దె.అశోక్ ను గెలిపిస్తే నేను హర్షవర్ధన్ రెడ్డి అండగా ఉండి అభివృద్ధి తోడ్పడతాయని అన్నారు.

బీరం.హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రామన్న గట్టు రిజర్వాయర్ సాధించి గోపాల్పూర్ సస్యశామలం చేస్తామని అన్నారు.మిద్దె అశోక్ ను గెలిపిస్తే మీ గ్రామానీ ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు .

ఈ కార్యక్రమములో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మాజీ ఎం.పి.పి.శ్రీధర్ రెడ్డి,జిల్లా ఎస్.టి.సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్,మండల కన్వీనర్ వీరసాగర్,మిద్దె.కృష్ణ,మాజీ సర్పంచ్ చందు నాయక్ పాల్గొన్నారు.మాజీ మంత్రి సమక్షంలో యువ నాయకులు గ్రామ అభివృద్ధికి నడుముకట్టిన కిషోర్ శెట్టి బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు.

# గ్రామాభివృద్ధి కోసం కత్తెర గుర్తుపై ఓటెయ్యండి

### భూక్య రాజేశ్వరి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించండి

### స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి గ్రామంలో విస్తృత ప్రచారం

### మాలబంజరలో సిపిఐ సర్పంచ్ అభ్యర్థి భూక్య రాజేశ్వరి గెలుపు కోసం విస్తృత ప్రచారం



సుజాతనగర్ తొలి సమయం డిసెంబర్ 14

సుజాతనగర్ మండలం లోని మాలబంజర గ్రామంలో సిపిఐ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్య రాజేశ్వరి గెలుపు కోసం సిపిఐ పార్టీ నాయకులు గడపగడపకు తిరుగుతూ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీని గెలిపించాలని కత్తెర గుర్తుపై మీ ఓటు వేసి భూక్య రాజేశ్వరి కత్తెర గుర్తుపై అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నాయకులు ప్రజలని కోరారు.ప్రచారంలో భాగంగా మాలబంజర గ్రామంలోని ప్రతి వీధిలో తిరిగి ప్రజలను నేరుగా కలుసుకుని సిపిఐ పార్టీ విధివిధానాలు గురించి చెబుతు, భూక్య రాజేశ్వరి సేవా కార్యక్రమాలను వివరించారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి, తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం, పేదల సంక్షేమం కోసం సిపిఐ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.

అలాగే మాలబంజర చర్చిలో అభ్యర్థి గెలుపు కోసం చర్చి పాస్టర్ ద్వారా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలోని ప్రజలకు కూడా కత్తెర గుర్తుపై ఓటు వేసి సిపిఐ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విస్తృత ప్రచార కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కుమారి హనుమంతరావు, జిల్లా సమితి సభ్యులు తాళ్ల వెంకటేశ్వర్ రావు, ఏఐటియుసి మండల నాయకులు గడ్డం రాజేందర్, దండు సురేష్, సిపిఐ సుజాతనగర్ మండల నాయకులు దొడ్డ వెంకన్న, బెల్లంకొండ వెంకటేష్, పలువురు సిపిఐ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ఆదివాసి 9 తెగల జేఏసీ పిలుపు

తొలి సమయం ఖమ్మం డిసెంబర్ 14:

ఆదివాసి ఉద్యమ నాయకులకు ఉద్యమ వందనాలు తెలియజేస్తూ ఆదివాసీ జేఏసీ భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ తెలియజేసింది జేఏసీ తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి.

రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి, జిల్లా, మండలం గ్రామ స్థాయి వరకు జాతి ఉద్యమాలలో, వివిధ సంఘాలలో, రాజ కీయ పార్టీలలో పనిచేస్తున్న ఆదివాసి ఉద్యమ నాయకు లందరికీ, పెద్దలకు, మహిళలకు, యువతకు, విద్యార్థులకు రాష్ట్ర ఆదివాసి తొమ్మిది తెగల జేఏసీ తరపున హృదయ పూర్వక వందనాలు.

తెలియజేసింది. మనం ఒక కీలకమైన మలుపు దగ్గర నిలబడి ఉన్నామని, సుప్రీం కోర్టులో మన హక్కుల కోసం వేసిన కేసు విషయంలో

ఇప్పటికీ ప్రభుత్వం స్పష్టమైన వైఖరి చెప్పకపోవడం, కౌంటర్ ఫైల్ పరిస్థితిని దాచిపెట్టడంమన జాతి మీద జరుగుతున్న నిర్లక్ష్యానికి స్పష్టమైన నిదర్శనం అన్నారు. రాజ్యాంగం రక్షణ అనే మాటలు నోళ్లలో, కానీ చేతల్లో మాత్రం ఓటు బ్యాంకు రాజకీయాలు ఇదే నేడు మనం చూస్తున్న నిజం. ఈ పరిస్థితుల నేపథ్యంలో, డిసెంబర్ 28న ఖమ్మం పట్టణంలో రాష్ట్ర ఆదివాసి తొమ్మిది తెగల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యచరణ సంసిద్ధత కార్యక్రమం రాష్ట్ర తొమ్మిది తెగల జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ నాయకత్వంలో

నిర్వహించబడుతున్నదని తెలియజేసింది. ఈ కార్యక్రమం రాబోయే రోజుల ఉద్యమ దిశను నిర్ణయించే వేదిక సభ అన్నారు. ఇది ప్రభుత్వ వైఖరిపై ఆదివాసి జాతి తరపున స్పష్టమైన నిర్ణయాలు ప్రకటించే వేదిక అని, ఈ సభ వేదిక ద్వారా మేము

ప్రకటించబోయే కార్యాచరణ

జనవరి 1 – కొత్త సంవత్సరం రోజున, ప్రభుత్వంలో ఉన్న వివిధ రాజకీయ ప్రజాప్రతినిధులకు గులాబీ పువ్వు ఇచ్చి సుప్రీంకోర్టులో వేసిన కేసుకు సంబంధించిన కౌంటర్ ఫైల్ స్థితిగతులపై నివేదిక ఇవ్వాలని శాంతియుతంగా గట్టిగా డిమాండ్ చేస్తామన్నారు.

జనవరి 14 వరకు డెడ్లైన్ గా నిర్ణయించామని, ఈలోపు ప్రతి రాజకీయ ప్రజాప్రతినిధి తమ వైఖరిని పత్రికా ముఖంగా బహిరంగంగా

జాతికి తెలియజేయాలన్నారు. మీరు జాతి తరపున ఉన్నారా? లేక పార్టీ తరపున ఉన్నారా, ఈ ప్రశ్నకు స్పష్టమైన సమాధానం చెప్పనిరాజకీయ

ప్రజాప్రతినిధులపై ఇళ్ల ముట్టడి

కార్యక్రమంనిర్వహించబడుతుందన్న విషయాన్ని ఈ సభ నుంచే స్పష్టం చేస్తున్నామన్నారు

ధర్మయుద్ధం – సాంస్కృతిక భారీ బహిరంగ సభసోయం బాబూరావు ఆధ్వర్యంలో,ఆదిలాబాద్‌లో నిర్వహించబడు తుందని, ఈ సభ మన సంస్కృతి, మన ఆత్మగౌరవం, మన హక్కుల గొంతుకగా నిలుస్తుందని, మద్దెమడుగు అభయాంజనేయ స్వామి మనోభావాలను దెబ్బతీసేలా, చెంచుల గడ్డపై సేవాలాల్ విగ్రహం ఏర్పాటు చేయడానికి

ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు నిరసనగా మహా పాదయాత్ర (జోడా) నిర్వహించబోతున్నామని ఈ వేదిక నుంచి హెచ్చరిస్తున్నామన్నారు. పార్టీలకతీతంగా స్వతంత్రంగా జాతి జెండా, జాతి అజెండాతో గెలిచిన సర్పంచ్ అభ్యర్థులను

రాష్ట్ర ఆదివాసి తొమ్మిది తెగల జేఏసీ తరపున చిరు సన్మానం చేయడం ద్వారా జాతి రాజకీయాల దిశను బలపరుస్తామ న్నారు. ఈ అంశాలతో పాటు,జాతికి సంబంధించిన ఇతర అన్ని ముఖ్యమైన విషయాలను రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో విస్తృతంగా చర్చించి తుది నిర్ణయాలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఆదివాసి కుటుంబానికి మా విజ్ఞప్తి

ఈ పిలుపున ఉద్యమ నాయకులకు విద్యార్థులకుమహిళలకు ప్రజాప్రతినిధులక పెద్దలకు ప్రతి గ్రామానికి చేరవేసి, డిసెంబర్ 28 – ఖమ్మం కార్యక్రమాన్ని

చరిత్రలో నిలిచేలా విజయవంతం చేయాలన్నారు జాతి కోసం హక్కుల కోసం ధర్మయుద్ధం కొనసాగుతుందని, ఇది తరతరాల హక్కుల పోరాటం.

ఇది ఆదివాసి జాతి గళం%

%ఇది హక్కుల పోరాట పిలుపు